# అతిమానస పరిణామ మార్గంలో

## ప్రయోగిక పరిణామముపై వ్యాసములు

సత్ప్రేమ్

మానవుడు పరివర్తన జీవి; అంతిమ దశ కాదు.

పృథ్వి పరిణామంలో మనిషి అతిమానస మగుటయే తరువాతి మెట్టు.

ఇది అంతర్యామి ఉద్దేశ్యము మరియు ప్రకృతి ప్రక్రియ కనుక అనివార్యము.

— శ్రీఅరవిందులు

మన ప్రయత్నా లన్నింటిలో మనం విఫల మైనప్పుడు, యీ పరిపూర్ణ మార్పుయొక్క మూలమును గ్రహించెదము.

— శ్రీఅరవిందులు

### ఉపోద్ఘాతము

రహస్యములు సరళమైనవి.

ఏలన, ఆ పరమ సత్యం సరళమైనది. పృథ్వి యందు అతి సరళమైనదది. అందులకే మనము దానిని గాంచలేము. ఆ పరమ సత్యం ఒక్కటే. భౌతికశాస్త్రవేత్తలు, గణితజ్ఞులు అనుకున్నట్లు రెండు కాదు. సూర్యరశ్మి పరచుకున్న సముద్ర తీరాన అలలను గాంచి చిరునవ్వులు చిందించు పసిపాపకు కూడా, అదే నురుగు అనాది నుంచి ఉన్నట్లనిపిస్తున్నదని తెలుసు. పురాతన జ్ఞాపకాల నుంచి పెల్లుబికే ఈ మహా అల రోజులను, విచారాలను ఒకే కథగా అల్లుతుంది. ఎంతో అనాది అయిన అది, మార్పు లేని అవతారిక అనిపిస్తుంది.  అనాది నుంచి వస్తున్న ఆ తరంగాలు పూర్వపు జ్ఞాపకములను జ్ఞప్తి పరచుచు, పెల్లుబికి వస్తున్న సృష్టి స్థితి లయల ద్వారా రోజులను, చింతనను ఒకే విధంగా అల్లి, మార్పు లేని అవతారికలా దృగ్గోచర మౌతుంది. ఇది ఎంత పెద్దదంటే అది ఎగురుతున్న సముద్రపు కొంగలు (sea-gull) ను చేరగలిగి వుంటుంది. ఒక్క క్షణ కాలంలోనే అన్నీ ఇమిడి వున్నాయి. సమస్త యుగాల, అన్ని ఆత్మల మొత్తం, ఈ నురుగుపై క్షణకాలం మాత్రం మెరిసే ఒకే ఒకే చిన్ని బిందువులో ఇమడి  వున్నాయి. కానీ ఆ బిందువును, ఆ చిరునవ్వును, క్షణాన్ని పోగొట్టుకున్నాము. ఆ ఏకత్వాన్ని మనం కూడికతో 1+1+1 పొందాలను కుంటున్నాము. కంప్యూటర్లలో అన్ని ప్రక్కల నుంచి వచ్చిన విజ్ఞానాన్ని జోడించి కలిపినట్లుగా, లోకాలను స్పందింపచేసి, స్మృతి కోల్పోయిన పసిబిడ్డ హృదయాన్ని కదలించే సరియైన సంగీత సరిగమలను సాధించటానికి మనం కృత్రిమంగా ఆ సరళత్వాన్ని తయారు చేయబోయాము. జీవితాన్ని సరళీకృతం కోసం చేసే గుణకారాల వలన పక్షి చాలా దూరంగా ఎగిరిపోయింది; చిరునవ్వు దూరమైంది; — తళతళ మెరిసే నురుగు కూడా మన సమీకరణాల వలన కలుషితమైంది. ఈ శరీరం మనదే అని ఖచ్చితంగా చెప్పలేము — అందమైన ఈ యంత్రం సర్వాన్ని కబళించి వేసింది.

ఒక చోట వెలుగొందుతున్నదే, అన్ని చోట్లా వెలుగొందుతున్నది. అందువలన అది ఒకే ఒకటి. సృష్టి అంతటికి ఒకే శక్తి ఆధారం. రెండు శక్తులు లేవు. దీనిని గ్రహించిన, సమస్తము గ్రహించి నటులే; ఈ ప్రపంచంలో ఉన్నది ఒకే ఒక శక్తి. పసిపాపకు కూడా తనే సామ్రాట్టు అని, హానికి అతీతుడనని తెలుసు. కానీ, వయస్సు వచ్చేకొలది, అది మరచిపోతుంది. మనిషి పెద్దవాడయ్యాడు.  ఆ పరమ సత్యాన్ని గ్రహించడానికి, యుద్ధాల ద్వారా, శత్రువులపై దండెత్తడం ద్వారా, ధ్యానము లేక ఇంద్రజాలము ద్వారా, సౌందర్యోపాసన ద్వారా, మతాచారాలు లేక శాస్త్రాల ద్వారా పొందటానికి అనేక దేశాలు, అనేక నాగరికతలు వాటి వాటి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. నిజానికి ఎవరు ప్రగతిని సాధించారో నిర్ణయించ లేము; నిర్మాత అక్రోపోలిసా, థేబన్ మాంత్రికుడా, కేప్ కెన్నెడి అంతరిక్ష వ్యోమగామియా లేదా సిస్టేరిసిన్ (Cistercian) సన్యాసా? వీరిలో ఒకరు దానిని తెలుసుకోవడానికి జీవితాన్ని త్యజించాడు, మరొకడు దానిని అర్థం చేసుకోకుండా దానిని కౌగలించుకున్నాడు, మరొకడు అందము ఛాయని వదిలిపెట్టాడు, మరింకొకడు మార్పులేని ఆకాశంలో తెల్లని బాటను ఏర్పరచాడు — మనం ఈ జాబితాలో ఆఖరివాళ్లం, అంతే. ప్రపంచపు సముద్రతీరంలో ఆ చిన్న బిందువు ఇంకా ఉంది. నక్షత్రాల క్రింద మన మెలా ఉన్నామో అలా దాన్ని పట్టుకోగలిగేవారి కోసం అది వెలుగులు జిమ్ముతూ

ఉంటుంది.

కొంతమంది ఆ సృష్టి రహస్యాన్ని స్పృశించారని చెప్పవచ్చు. గ్రీకులకు, ఈజిప్షియన్స్‌కు తెలిసి యుండవచ్చు; భారతదేశంలో వేదకాలపు ఋషులకు కచ్చితంగా తెలుసు. ఈ సృష్టి రహస్యాలు చెట్లకు పూసే పువ్వు ల్లాంటివి. వాటి వికాసాని కొక నిర్దిష్టమైన ఋతువు, కనిపించని పెరుగుదల, అకస్మాత్తుగా వికసించటము ఉంటుంది. ప్రతిదానికి ఒక సమయ ముంటుంది. మన పైన నక్షత్రాల కలయిక, నురుగు కప్పిన శిలలపై సముద్రపు కొంగల ప్రయాణము; ఇంకా చెప్పాలంటే కెరటాల పొంగులో నుండి ఉబికిన నురగ, అన్నీ ఒకే ఒక రితబద్ధమై కదులుతూ ఉంటాయి. అలాగే మానవ జన్మ కూడా. జ్ఞానం, శక్తి అయిన ఆ రహస్యానికి కూడా దాని సమయ ముంటుంది. ఆ రహస్యం – ఆ జ్ఞానానికి, శక్తి ఆవిర్భావానికి ఒక సమయ ముంటుంది. ఒక శరీర కణం కొంచెం పరిణామం చెందినంత మాత్రాన ప్రపంచాన్ని మార్చగలిగే జ్ఞానశక్తిని ధరించలేదు. పరిణామ క్షేత్రం సిద్ధమయ్యేంత వరకు ప్రపంచాన్ని మార్చలేదు, మహావృక్ష పుష్ప వికాసాన్ని వేగిరపరచ లేదు.

పృథ్విపై యిప్పుడు ఆ శుభ సమయము ఆసన్న మైనది.

ఆ సమయము కచ్చితంగా వచ్చేసింది. వికసించని పుష్పము మొగ్గలా కనిపిస్తున్నా, కలకత్తాలో గాంధీ మహాత్ముని విగ్రహాన్ని తల కొట్టేసినా, పురాతన దేవతలు కూలిపోయినా, తత్వము, మేధపై బతుకుతున్న మానసిక జీవులు వినాశనాన్ని కోరుతున్నా, పురాతన రోమన్లు చేసినట్లుగా విదేశీ ఆటవికులను జైలుగోడలు బ్రద్దలుకొట్టటానికి ఆహ్వానించినట్లుగా; ఇంకొందరు రసాయనాల ద్వారా, సుఖాల ద్వారా స్వర్గాలను అందుకోవాలని కోరుకుంటున్నా, అది ప్రపంచమంతా ఆవిర్భవిస్తోంది. లెక్క లేనన్ని భూమి పగుళ్ల ద్వారా, శరీర కణాలన్నిటి ద్వారా భూమి రొప్పుతూంది, మూలుగుతూ కణకణాలు పరివర్తన కోసం తపిస్తున్నాయి. చెడు అని చెప్పబడుతున్నది నూతన జన్మయొక్క ప్రచ్ఛన్న వేషం. దానిని ఎలా నిర్వహించాలో మనకు తెలియదు. మొదటి మానవుడు కోతుల మధ్య సతమతమై, ఎలా అనేక విపత్తులను ఓర్చుకున్నాడో, అలాగే మన మిప్పుడు పరిణామ విపత్తులో పడి యున్నాము.

పృథ్వీ తత్వము ఒకటే గావున దాని మార్పుకు కూడా సమాధానము ఒక్కటే. సత్యము లాగే ఒక ఏకైక బిందువు రూపాంతరీకరణ అన్నిటినీ రూపాంతరీకరిస్తుంది. ఆ బిందువును చట్టాలు, విజ్ఞానశాస్త్రాలు, మతాలు, వివిధ ఆలోచనా విధానాలు మెరుగుపరచడం ద్వారా కనుకొనలేము. అదంతా పాత యంత్రాంగం. అది ఒక నట్టు బిగించడం గాని, మెరుగుపర్చడం కాని, జోడించడం కాదు. తీవ్రంగా ఉక్కిరిబిక్కిరి అవుతున్నాము. ఆ బిందువుకు మన తెలివితేటలతో సంబంధం లేదు. మొదట ఈ యంత్రాన్ని బిగించటం లేదా మనిషిని మెరుగుపరచటం అంటే అతని బలహీనతలను, పాత గొప్పతనాలను గూర్చి గొప్పలు చెప్పుకోవడమే. మనిషి అపరిపక్వత ప్రకృతి ఆఖరి మాట కాదు, అలాగే పరిపూర్ణత కూడా ఆత్మ ఆఖరి శిఖరం కాదు అన్నారు శ్రీఅరవిందులు. మన మేధకు అందని దూరంలో, భవిష్యత్తులో ఈ బిందువు ఉంది. ఆకు రాల్చిన ఫ్లేమ్ చెట్టు పువ్వుల్లా ఆది అంతరంగ లోతుల్లో పెరుగుతున్నది.

మనము మూలంలోకి వెళ్ళడానికి, సమస్యను గ్రహించడానికి సిద్ధపడితే, భవిష్యత్తుకి చుక్కాని దొరుకుతుంది. మానవ ప్రమాణాల్లో తప్ప వేరెక్కడ ఉంది, ఆ హృదయం? ఒక రోజు నీళ్లల్లో నుండి సరీసృపాలు నేల మీదకు వచ్చి ఎగరాలనుకున్నాయి, అడవిలోంచి బయటకు వచ్చిన కోతులు ఈ ప్రపంచాన్ని విచిత్రంగా చూసాయి. అపలేని ఆ కోరికే మరొక స్థితిపై ధ్యాసను లగ్నం చేసింది. ఆ మరోదానిపై లగ్న మైన ఆ సరళమైన చూపులోనే రూపాంతరీకరణ శక్తి ఉండి ఉండవచ్చు, భవిష్యత్తుకు సింహద్వారాలు తెరిచే శక్తి ఆ చూపుకు, ఆ కోరికకు, ఎరుక లేని బిందువు పిలుపుకు ఉంది.

మనసు నిర్మించిన ఎలక్ట్రానిక్ స్వర్గాల కంటె అద్భుత ప్రపంచము భవిష్యత్తులో ఉందని మనము నొక్కి చెపుతున్నాము. కానీ, మానవజన్మ పరిణామానికి సరీసృపాల ఉచ్ఛస్థితిలో ఆర్కియోప్థెరిక్స్ (archaeopteryx) లాగ అంత్యదశ గాదు. పరిణామ ప్రవాహానికి ఏది అఖరు స్థితి కాగలదు? మనలో మనం స్పష్టంగా చూస్తున్నాము. మరిన్ని అద్భుత ఆధునిక యంత్రాలు కనుగొంటూ మానవ పరిమితులను విస్తరించుకుంటూ పోతున్నాము. బృహస్పతి, శుక్ర గ్రహాలకి కూడా వెళ్లాము. ఈ ప్రగతి అంతా నామమాత్రము, మోసపూరితము, అణగార్చి వేసేది, మనం దేనినీ విస్తరించలేము. మానవజాతిని సక్రమంగా పరిరక్షించుకొనలేని ఓ నిస్సహాయమైన మానవుని, అంతరిక్షములోకి మాత్రం పంపిస్తాము. మనము నిజంగా పరివర్తనలో ప్రగతిని సాధించ లేదు. మానసిక గాలి బుడగను అత్యంత పెద్దదిగా చేసాము. అది యెప్పుడైనా మన కళ్ల ముందే పేలిపోవచ్చు.... మనం మనిషిని మెరుగుపరచ లేదు; మనిషిని వైపరీత్యుడిని చేసాము. అది మరో విధంగా చేసి ఉండవచ్చు. లోపం మనుష్యుల లోని అనర్హత, మేధాశక్తి లోపము కాదు. ఎందుకంటే తీవ్రంగా నెట్టితే అవి గొప్ప సాధువును, అత్యాధునిక యంత్రాన్ని లేక బ్రహ్మరాక్షసిని సృష్టిస్తాయి. ఒక సాధు సరీసృపము సాధు సన్యాసిని మించి పరిణామ నిచ్చెన ఎక్కదు. లేదా ఇదంతా మరచి పోదాం.

సత్య మేమన, మనుష్యుని లేక ఒక జీవి శిఖరాయమాన స్థితి, ఆ జీవి పరిపూర్ణత్వానికి చేరటం ద్వారా జరగదు. అది ఆకాంక్షించే మరో దానిపై మాత్రమే ఆధారపడి ఉంటుంది గాని, అదే జీవిస్థితిపై కాదు. అది పరిణామ సూత్రం. మనిషిది ఆఖరి స్థితి కాదు. మనిషి పరివర్తన జీవి అన్నారు శ్రీఅరవిందులు. మామిడి విత్తనంలో చిటారు కొమ్మ ఎలా గర్భితమై ఉంటుందో, అలాగే మనిషి అతిమానసానికి  పయనిస్తున్నాడు. ఏమన మనలను చీల్చి చెండాడి వేధిస్తున్న అసలు కార్యక్రమము, అసలు సమస్య ఈ పరివర్తన ఎలా సాధించడము అనేదే.

జర్మన్ తత్వవేత్  నీచే (Nietzsche) కూడా అదే అన్నాడు. అతని సూపర్ మేన్ మనిషిని విరాట్టును చేయడమే. ఫలితం ఐరోపా ఖండంలో యెన్ని యుద్దాలు, యెంత మారణహోమం జరిగాయో మనం చూసాం. అది పరిణామం కాదు. అది మానవాహంకారానికి పరాకాష్ట, పురాతన ఆటవిక స్థితికి తిరోగమనం. సూపర్ మేన్ కాదు మనకు కావలసింది, మనిషి గుండెల్లో గుసగుస లాడుతున్న మరేదో. అది ఆదిమ మానవుడి పెడబొబ్బలకి సంగీత విద్యాంసుడు బాక్ గంభీర గానానికి మధ్య ఉన్నంత తేడా. అలాగే బాక్ (Bach) సంగీతం కూడా అంతర్వాణి ముందు నిరర్థకాలే.

శ్రీమాతారవిందుల బోధనా వెలుగుకు ఉన్మీలనమై ఈ పరివర్తన సాధిద్ధాము. అలా  మనలను మనము నడుపుకొంటూ, ఇతరులు టెస్ట్ ట్యూబు బిడ్డలను తయారుచేస్తున్నట్లుగా (రాక్షస అట్టహాసాలను వింటూండవచ్చు) ఒక పద్ధతిగా పరిణామానికై పని చేస్తూ సాధిద్ధాము.

బురదలో పెరిగే తామర రహస్యము ఎలా లేదో, జీవిత రహస్యము జీవితంలో లేదు. మనిషి రహస్యం మానవునిలో లేదు — అన్నారు శ్రీఅరవిందులు. బురద, సూర్యకిరణాల సంగమమే కమల పువ్వు యొక్క జనన రహస్యం. ఈ కలయికనే, ఈ పరివర్తన బిందువునే మనము కనుగొనాలి.  అప్పుడే సముద్రపు ఒడ్డున ఆడుకుంటున్న పసివాని ఆశ్చర్యాన్ని, ఎగిరి పడుతున్న ఆ సముద్రపు కెరటాల ద్వారా వినే సంతోషాన్ని, విశ్వాన్ని నడిపిస్తున్న ఆ దివ్యశబ్దాన్ని, ఆ బ్రహ్మానందాన్ని చూపించబోతుంది భవిష్య కాలము.

మనిషికి అసాధ్యమనిపించినది పసివాడి ఆటలా మారగలదు.

## Unlock the Foodgates to the future

## Missing

## భవిష్యత్తు లాకుల (ఆనకట్ట) తలుపులు తెరవండి

అవును. ఆ బిందువులో సర్వం ఉంది. అది సర్వశక్తివంతమైనది. అది ప్రతి హృదయంలోనూ, వస్తువులోనూ, రోదసీలోని ప్రతి బిందువులోను, ప్రతి క్షణములోను, నురగలోని ప్రతి బుడగలోను అనంత సూర్యకిరణాలలోని ఒక మెరుపు. అది నిర్విరామంగా తను ఒక క్షణంలో చూసినదానిని మించిన దవుతోంది.